17వ
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,10 సెప్టెంబర్ 2024



# జాతీయ రహదారికి అప్రోచ్ రోడ్లు నిర్మించాలి

**– కేంద్ర మంత్రి వర్మకు ఎమ్మెల్యే బొలిశెట్టి వినతి**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మని స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ గృహానికి ఆహ్వానించారు. శ్రీనివాస్ వర్మతో పాటు భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం అసెంబ్లీ కన్వీనర్ ఈతకోటభీమశంకరరావు(తాతాజీ),బీజేపీసీనియర్ నాయకులు హాజరయ్యారు. కేంద్ర మంత్రి దృష్టికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, తాతాజీ ఎన్ హెచ్ 16 అప్రోచ్ రోడ్ల ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే స్పందించి హైవే అధికారులతో మాట్లాడారు. పట్టణంలో రోడ్లు, కొన్ని నియోజకవర్గలో సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే, తాతాజీ, బీజేపీ నాయకులు కేంద్ర మంత్రికి వివరించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చి జరిగినది. త్వరలో తాడేపల్లిగూడెం అసెంబ్లీస్థాయి సమావేశం భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీల కూటమి ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేస్తామని కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్‌వర్మ అన్నారు. కూటమి సమావేశానికి ఒకటి రెండు రోజుల్లో తేదీ ఖరారు చేసి స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌కి,తెలుగుదేశం అసెంబ్లీ ఇంచార్జ్ వలవల మల్లికార్జునరావు(బాబ్జి)కి, ఈతకోట భీమ శంకరరావు (తాతాజీ)కి తెలియపరుస్తానని అన్నారు.

# వరద బాధితులందరికీ నిత్యావసరాలు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలలోని బాదితులందరికీ నిత్యావసర వస్తువులు అందించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో వరద పరిస్థితి, నిత్యావసర వస్తువుల పంపిణీపై అధికారులతో సోమవారం సాయంత్రం టెలీకాన్ఫెరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వరద ప్రభావానికి గురై నష్టపోయిన ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం నిర్ధేశించిన మేరకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలనీ, కొల్లేరు ప్రాంతంలోని కొన్ని గ్రామాలలో వరద నీటిలో ఇళ్ళు ముంపునకుగురైన కుటుంబాలకు కూడా నిత్యావసర సరుకులు, త్రాగునీరు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం వరద నీరు అత్యధికంగా వచ్చిన స్థాయి ని మార్కింగ్ చేసుకుంటే, ప్రస్తుత వరద పరిస్థితి తగ్గిందా లేదా తెలుస్తుందన్నారు.బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన దృష్ట్యా జిల్లాలో వరద ప్రమాదంపూర్తిగా తొలగలేదన్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతున్న దృష్ట్యా, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని అధికార సిబ్బంది పూర్తి అప్రమత్తంతో ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను వరద పరిస్థితిపై అప్రమత్తం చేయాలన్నారు.గిరిజనప్రాంతాలలోవాగులు పొంగుతుండ డంతో కాజ్ వేలు, కల్వర్టులు వద్ద ప్రజలు, వాహనాల రాకపోకలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.వరదల అనంతరం



మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలో పారిశుధ్యం,వైద్యం, సురక్షిత త్రాగునీరు, దెబ్బతిన్న ఇరిగేషన్ వనరులకు మరమ్మత్తులు చేయించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అన్ని గ్రామాలలో పారిశుధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిపిఓ ను కలెక్టర్ ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ఫీవర్ సర్వే నిర్వహించి, విష జ్వరాలతో బాధపడే వారిని గుర్తించి, వారికి మెరుగైన చికిత్స అందించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

## కిక్కిస తొలగింపు పనులు

# త్వరగా పూర్తిచేయాలి

**– కలెక్టర్ నాగరాణి,ఎమ్మెల్యేలు కామినేని,రఘురామ కృష్ణంరాజు**



**ఆకివీడు,మేజర్‌న్యూస్:** ఉప్పుటేరు వద్ద కొల్లేరు వరద నీటి ఇబ్బంది లేని విధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సరిహద్దులోని ఆకివీడు మండలం దుంపగడపవద్ద ఉప్పుటేరులో గుర్రపు డెక్క, కిక్కిస తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్‌ఆస్మి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు,కైకలూరు శాసన సభ్యులు కామినేని శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. కొల్లేరు నీరు ఉప్పుటేరు ద్వారా మాత్రమే సముద్రంలో కలుస్తుందన్నారు.కొల్లేరుఉప్పుటేరు వద్ద కలిసే ప్రాంతంలో నీటి ప్రవాహానికికిక్కిస అడ్డంకిగా ఏర్పడిందన్నారు. ఉప్పుటేరు రైల్వే బ్రిడ్జి,అర్‌అండ్‌బి బ్రిడ్జి దిగు భాగంలో జరుగుతున్న కిక్కిస తొలగింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలనిజిల్లాకలెక్టర్ ఆదేశించారు .కొల్లేరులో నీటి మట్టం క్రమంగా పెరుగుతూ సరిహద్దు మండలం ఆకివీడులోని సిద్దాపురం,చిన్నమిల్లిపాడు గ్రామాలవద్ద పంట పొలాల్లో నికి చొచ్చుకు వస్తున్న వరద నీటిని వీరు పరిశీలించారు. కొల్లేరు తీరమండలం అయిన ఆకివీడు వద్ద ఉప్పుటేరు గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేయడం జరిగిందన్నారు.

**–ఇరిగేషన్ సహాఇంజనీర్‌వెంకటేశ్వరరావుకు జిల్లా కలెక్టర్ అభినందనలు –** ఉప్పుటేరును అనుకుని ఉన్న గ్రామాలు భారీ వరద ముంపుకు గురికాకుండా ముందస్తుగా మేల్కొని గతపది రోజులుగా ఉప్పుటేరులో కిక్కిస తొలగింపు పనులను ప్రారంభించి దబరాల ద్వారాతొలగింపు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ముందస్తు చర్యలు చేపట్టడంలో శ్రద్ధ వహించిన ఇరిగేషన్ సహాయంఇంజనీర్ వెంకటేశ్వర రావును జిల్లా కలెక్టర్‌శాలువాకప్పిప్రత్యేకంగా అభినందించారు.

ఉప్పుటేరు పరిశీలన సందర్భంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీమ్ ఆస్మి,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, జిల్లా జలవనరులశాఖ అధికారి పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏఇ వెంకటేశ్వరరావు,ఆకివీడు తాహసిల్దార్ ఎన్.వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

**–మెడికల్ క్యాంపు ఆకస్మికతనిఖీ–**ఉప్పుటేరు నీటికారణంగా ముందస్తుగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు.మెడికల్ క్యాంపును సందర్శించిన సందర్భంలో డిఎంహెచ్వో డాక్టర్ డి.మహేశ్వరరావు, పెదకాపవరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ ఏఎన్ఎంలు, ఆశాలు, ఆకివీడు తాసిల్దార్ ఎన్ వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## ఫైర్ ప్రేయర్ టీం నూతన కమిటీ ఎన్నిక



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:** మండలంలోని మర్రిగూడెంలో షాలేము గాస్పెల్ మినిస్ట్రీస్ అద్యక్షులు కురసం నిరీక్షణరావు అధ్యక్షతన స్తానిక చర్చినందు సోమవారం ఫైర్ ప్రెయర్ టీం 4వ వార్షికోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకు కట్ చేశారు. అనంతరం నూతనకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కమిటీ నూతన అధ్యక్షులుగా పాస్టర్ జి.జ్ఞాన్ రాజు, గౌరవ అధ్యక్షులుగా పాస్టర్లు సిహెచ్ హెూషేయ, కె.నిరీక్షణ రావు, కార్యదర్శి వై.పాల్ చిన్నారావు, కోశాధికారి సిహెచ్ రమేష్‌లు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు అందరూ కలసి ఎంపికైన నూతన కమిటీ సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా పాల్గొన్న తెలంగాణా రాష్ట్ర ఎన్ సిసి పొలిటికల్ వింగ్ అద్యక్షులు రెవరెండ్ ఎం. కరుణాకర్ ప్రసంగించారు. యేసుక్రీస్తు భూమి మీద శాంతి స్థాపన కోసం వచ్చారని క్రస్తవ విశ్వాసులు సమాజ శాంతి స్థాపనకు కృషి చెయ్యాలన్నారు. నూతన అధ్యక్షులు జ్ఞాన్ రాజు మాట్లాడుతూ కమిటీ అబివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం దేశంకోసం, విజయవాడ వరదబాదితుల క్షేమం కోసం ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు టి. ప్రసన్న, టి.అకుల, దదాను, జాన్, మీకా, ప్రసాద్, జోయల్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవడానికి సిద్ధం : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం/విజయవాడ,మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు 9వ తేదీ నుంచి మూడు రోజులపాటు విజయవాడ వరద బాధితుల ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. తాడేపల్లిగూడెంతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి ఆహార పొట్లాలతోపాటు నిత్యవసర సరుకులు అందించేందుకు జనసేన నాయకులతో పాటు తెలుగుదేశం బిజెపి నేతలు చేస్తున్న సాయం మరువలేమన్నారు. విజయవాడ లోని సింగ్ నగర్, ప్రకాష్ నగర్, పాయకాపురం, రాజీవ్ కాలనీ బుడమేరు మునక ప్రాంతాల్లో ఆయన ట్రాక్టర్ పై పర్యటించారు. అనంతరం వరద బాధితులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 25 కేజీల బియ్యం ఉల్లిపాయలు బంగాళాదుంపలు నిత్యవసర సరుకులు స్వయంగా ఇంటింటికి తిరిగి వారికి అందజేశారు.


### కిలాడీ భవానికి పాన్ -ఇండియా ఐకాన్ టీచర్ అవార్డు



**మండవల్లి,మేజర్‌న్యూస్ :** మండవల్లి గ్రామానికి చెందిన కిలాడి శ్రీనివాస రావు, జ్యోతిల కుమార్తె కిలాడి భవాని ఈ అవార్డు అందుకున్నారు. కైకలూరు శ్రీ చైతన్య హైస్కూల్ హిందీ టీచర్‌గా భవాని పని చేస్తున్నారు. టీచర్స్ డే సందర్భంగా గుంటూరులో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అవార్డు ప్రధాన చేయడం జరిగింది. కిలాడి భవాని అవార్డు పొందినందుకుగాను పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## యండగండి డ్రైయిన్‌కు మొదటి ప్రమాద హెచ్చరిక


**తాడేపల్లిగూడెం/తణుకు,మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం మీనవల్లూరు,అత్తిలి మండలం తిరుపతిపురం, తణుకు మండలం దువ్వ గ్రామాల లాకులు, బ్రిడ్జి, ప్రధాన కాలువ ఉదృత్తిని, పంట పొలాలను సోమవారం సంబంధిత అధికార్లతో జిల్లా జాయింటు కలెక్టర్ సుడిగాలి పర్యటనలు చేశారు. ప్రస్తుతం లాకులు, షట్టర్లు, గేట్లు పనితీరు ఎలా ఉన్నది లాకులు మెయింటెన్స్‌అప్రమత్తంగా,సమర్ధవంతంగా పరిశీలనలు చేసుకోవాలన్నారు. లాకులు, షట్టర్లు, గేట్లుకు నిర్ణీత కాలంలో గ్రీజు, తదితర ఆయిల్స్ పెట్టాలని, ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని ఆదేశించారు.యనమదుర్రు డ్రైన్ మొదటి ప్రమాద హెచ్చరిక 29 అడుగులు గాక 29.2 అడుగులు చేరి మొదటి ప్రమాద హెచ్చరిక నడుస్తున్నదని, నీటి మట్టం 31 అడుగులకు పెరిగితే రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేస్తామని జల వనరులశాఖ అధికారులు జిల్లా జాయింటు కలెక్టరుకు వివరించారు. స్పందించిన జిల్లా జాయింటు కలెక్టరు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయకముందే ముందస్తుగా అన్ని



చర్యలు తీసుకోవాలన్నారు. వీరితో ఇన్చార్జి రెవిన్యూ డివిజనల్ అధికారి బి.శివనారాయణ రెడ్డి,మూడు మండలాల తహాశీల్దార్లు, యంపిడివోలు, జలవనురులశాఖ సహాయక ఇంజనీర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రెవిన్యూ, ఇరిగేషన్, సచివాలయ సిబ్బంది, ఉన్నారు.

## పంచాయితీలకు పవన్ కళ్యాణ్ విరాళం స్ఫూర్తిదాయకం

**– మంత్రి కొలుసు పార్థసారధి**



**నూజివీడు,మేజర్‌న్యూస్:** పంచాయతీలకు 1లక్ష రూ. ఆర్థిక సాయం మంత్రి కొలుసు పార్థసారధి నూజివీడు పట్టణం శ్రీ కృష్ణ ఫంక్షన్ హాలునందు నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం వరద బాధితుల సహాయార్థం భారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంచాయితీలకు రూ.1లక్ష రూ, ఆర్థిక సహాయం అందించిన మంత్రి కొలుసు పార్థసారధి గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన పంచాయతీలకు 1 లక్ష రూ,చొప్పున తన సొంత నిధులను 6 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,పంచాయతీ శాఖ మంత్రి కె.పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కొలుసు పార్థసారధి నూజివీడు నియోజకవర్గములో 23 గ్రామ పంచాయితీలకు 1లక్ష రూ,చొప్పున చెక్కులను పంపిణీ చేసిన మంత్రి కొలుసు పార్థసారధి నూజివీడు మండలానికి 6 గ్రామాలు ఆగిరపల్లి మండలానికి 15 గ్రామాలు ముసునూరు మండలానికి 2 గ్రామాలు చొప్పున ఆయా గ్రామ సర్పంచులకు మంత్రి కొలుసు పార్థసారధి చెక్కులు అందజేశారు.

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయకర్, కొత్తపల్లి

**నర్సాపురం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 400 పంచాయితిలకు 1 లక్ష చొప్పున పంపిణి చేశారు. ఈ చెక్కులను సోమవారం పాలకొల్లు నియోజవర్గం యల్లమంచిలి మండలంలో ఉన్న 11 గ్రామ పంచాయతీలకు, నర్సాపురం నియోజవర్గం పేరుపాలెం గ్రామ పంచాయతీకి లక్ష రూపాయల చొప్పున ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జనసేనరాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ బన్ని వాసు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, రాష్ట్ర పీఏసీ సభ్యులు కనకరాజు సూరి చనమలచెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ముంపు గ్రామాలను పర్యటించిన ఎమ్మెల్యే

**– కామినేనికి త్రుటిలో తప్పిన పెను ప్రమాదం**



**కైకలూరు,మేజర్‌న్యూస్:** కైకలూరు మండలం, కొల్లేరు ముంపు గ్రామాలను అధికారులతో కలిసి కామినేని పర్యటించారు. పందిరిపల్లి గూడెం గ్రామం దగ్గర ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న వాహనం వరద నీటి ఉప్పునకు గురైంది. తృటిలో తప్పిన పెను ప్రమాదం సంఘటన స్థలంలో అధికారులు నాయకులు అప్రమత్తతో తప్పిన ప్రమాదం అనంతరం ముంపు గ్రామాలు పెంచికలమర్రు, వడ్డగాడి తిప్ప, పందిరిపల్లి గూడెం, లక్ష్మీపురం, గోకర్ణపురం, శృంగవరపాడు, గుమ్మళ్ళపాడు, గ్రామాల్లో పర్యటించి గ్రామ పెద్దలు సర్పంచులతో వరదలతో జాగ్రత్తగా ఉండాలని అప్రమత్తం చేశారు. ఫారెస్ట్ డి ఎఫ్ ఓ రవిశంకర్ మాట్లాడుతూ ఇటీవల బుడమేరు ఉగ్రరూపం దాల్చిన నేపథ్యంలో ఎగువ నుండి వచ్చే నీరు కొల్లేరులోకి మొత్తం 67 డ్రైన్ల ద్వారా నీటి ప్రవాహం కొల్లేరులోకి వస్తుందన్నారు.

ముంపు గ్రామాలకు సంబంధించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ కూడా నిర్వీర్యం అయినాయి..

డ్రైన్లు అన్ని కూడా రిపేరు చేయకపోవడం వల్ల వరద ఉప్పొంగి వేలాది ఎకరాలు పంట నష్టం వాటిల్లిందని అన్నారు. ఉప్పుటేరులో పేరుకుపోయిన గుర్రప్పు డెక్కన్ తొలగించటం వల్ల దిగువకు నీరు సాఫీగా వెళుతుందని తెలిపారు.

గ్రామాల్లో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారైయిని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రోడ్లకి సంబంధించి నిధులు వచ్చేలాగా చూస్తానని వరదలు తగ్గిన అనంతరం రోడ్లు పూర్తిస్థాయిలో చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డీ సాధికారక బలే ఏసు రాజు, కొల్లి బాబి,పూలరాజి, విజయలక్ష్మి గ్రామాల పెద్దలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో పారిశుద్ధ్యం అధ్వాన్నం

**– న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రత్న ప్రసాద్**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రన్యాయసేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి . ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ సోమవారం స్థానిక అమీనాపేటలోని బాలికల బీసీ సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ వసతి గృహంలో బాలికలకు అందుతున్న వసతుల పైన పరిశీలించడం జరిగిందని ఈ వసతి గృహమునందు పారిశుధ్యం, మురుగునీరు అస్తవ్యస్తంగా ఉన్నదని ఇదే పరిస్థితి కొనసాగితే విద్యార్థులకు విష జ్వరాలు ప్రభలేఅవకాశంఉందని సూచించారు, కావున అధికారులు పారిశుద్ధ్యముపైన ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్లు ఎ.గంగాభవాని, కె.సునీత పాల్గొన్నారు.

### తమ పురిటి బిడ్డ మృతికి పి.హెచ్.సి సిబ్బందే కారణం



**టి.నరసాపురం,మేజర్ న్యూస్:** తమ బిడ్డ చనిపోవడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందే కారణమంటూ బాలింత కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. బొర్రంపాలెంనకు చెందిన బాధిత మహిళ రేఖ తెలిపిన వివరాల ప్రకారం తనకు పురిటి నొప్పులు రావడంతో ఆదివారం రాత్రి స్థానిక పీహెచ్సీలో పురుడు పోసుకునేందుకు వచ్చినట్లు తెలిపారు. పురుడు రావడానికి సమయం పడుతుందని వైద్యులు జాప్యం చేస్తూ వచ్చారని, సోమవారం సాయంత్రం నాలుగు తర్వాత పురుడు వచ్చిందన్నారు. ఆతర్వాత తన బిడ్డను జంగారెడ్డిగూడెం పిల్లల ఆసుపత్రికి పంపారని అప్పటికే బిడ్డ మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఆమె బంధువులు పి హెచ్ సీకి చేరుకుని బిడ్డ మృతికి కారణం వైద్య సిబ్బందే అని, పురుడు పోయడంలో నిర్లక్ష్య వైఖరి వల్ల బిడ్డ మృతి చెందిందని ఆందోళనకు దిగారు. ఈవిషయమై వైద్యురాలు ఇమామ్ మాట్లాడుతూ బిడ్డకు తల్లి కడుపులోనే పేగు వరు సలుగా చుట్టుకుని ఊపిరి ఆడక మృతి చెందినట్లు తెలిపారు. అనంతరం అక్కడకు చేరుకున్న ఏఎస్సై జయకుమార్ వైద్య సిబ్బందితో బాలింత బంధువులకు సర్ధి చెప్పడంతో వారు శాంతించారు.

### కలకుర్రులో నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఆర్డిఓ



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు రూరల్ మండలం కలకుర్రు గ్రామాన్ని సోమవారం ఏలూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్ఎస్ కెఖాజావలి సందర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు బియ్యం, పంచదార, వంటనూనె, ఉల్లిపాయలు, కందిపప్పు, బంగాళదుంపలు పంపిణీ చేశారు. వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేయడంతోపాటు బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు సహాయ చర్యలు నిర్వహిస్తున్నామన్నారు. ఏలూరు డివిజన్ 7 పునరావాస కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
మంగళవారం,
10 సెప్టెంబర్ 2024



# వరద బాధితుల కోసం ఉచిత వైద్య శిబిరం



**విజయవాడ/ఏలూరు,మేజర్ న్యూస్:** సెయింట్ జాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు వరద బాధితులకు విజయవాడలో నైజాం గేట్ సెంటర్ వింజపేట శ్రీ విద్యాంజలి స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్ష లు నిర్వహించి ఉచితంగా 300 మందికి పైగా ఉచితంగా మందులు పంపిణీ చేసినట్టు సొసైటీ అధ్యక్షులు పెరికె వరప్రసాదరావు తెలిపారు. ఈ క్యాంపునకు డాక్టర్ అలేఖ్య, డాక్టర్ చంద్రిక వింజిపేట మహిళా నాయకురాలు ఎండి సల్మా సుల్తాన్ ,మెడికల్ స్టాప్ పాల్గొన్నారని వివరించారు.

# డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన 'దేశం' నేతలు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** నర్సాపురం డిఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మురళీకృష్ణను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాధ్ ఠాగూర్, నర్సాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు,నర్సాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వర రావు,షేక్ హుస్సేన్, నాగిడి రాంబాబు, తదితరులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పలు విషయాలు డీఎస్పీతో చర్చించారు.

# ఇసుక రవాణ చేసే వాహనాలను రిజిష్టర్ చేసుకోవాలి

**– ఈనెల 11 నుంచి కొత్త మార్గదర్శకాల మేరకు సరఫరా**



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఇసుక రవాణాచేసే వాహనాలను ఆన్ లైన్ ద్వారా సోమవారం సాయంత్రం నాటికి రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు.

సోమవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా ఇసుక సమన్వయ శాఖల అధికారులు,లారీ యజమానులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాలసీపై అవగాహన కలిగించారు. సెప్టెంబరు 11 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత ఇసుక విధానంలో కొత్త మార్గదర్శకాల మేరకు పంపిణీ విధానం ఉంటుందన్నారు. పూర్తి పారదర్శకత, జవాబుదారీ తనంతో ఉచిత ఇసుక పంపిణీ జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఆన్ లైన్ ద్వారా లారీ యాజమాన్యాలు తమవాహనాలను రిజిష్టర్ చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇంత వరకు 60 వాహనాల రిజిస్ట్రేషన్ జరిగిందని, మిగిలిన వాహనాల రిజిస్ట్రేషన్ కూడా సోమవారం సాయంత్రం నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. నూతన ఇసుక విధానం ప్రజలకు మేలు జరిగేలా ట్రాన్స్ ఫోర్టర్లు సహకరించాలన్నారు. ప్రస్తుతం గరిష్టంగా రోజుకు 20 టన్నుల వరకు ఒక వ్యక్తికి ఇవ్వడం జరుగుతుందని జిల్లాలో సరాసరి రోజుకు వెయ్యి మెట్రిక్ టన్నులు బుకింగ్ జరుగుతుందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ నుంచి కొత్త ఇసుక పాలసీ విధానంలో అమలు చేయవల్సిన విధి విధానాలను వివరించారు. ఈ సమావేశంలో మైనింగ్ డిడి రవికుమార్, ఉప రవాణా కమీషనరు ఎస్. శాంతకుమారి, డిపివో టి. శ్రీనివాస విశ్వనాధ్, కాలుష్యనియంత్రణ మండలి ఇఇ వెంకటేశ్వరరావు, ఆర్టిఓ శ్రీహరి, వ్యవసాయ శాఖ జాయింట్‌డైరెక్టర్ హబీబ్ భాష,ఇరిగేషన్,సెబ్‌తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఉంటాం



**– పునరావాస కేంద్రాలు ఏర్పాటుకు సిద్ధం : ఎమ్మెల్యే**

**భీమడోలు,మేజర్‌న్యూస్:** వరద బాధితులకు అండగా ఉంటామని, వారి రక్షణకు, సంరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు హామీ ఇచ్చారు. ఆయన భీమడోలు మండలంలో కొల్లేరు లంక గ్రామాలను సోమవారం సందర్శించారు. వరద ప్రమాదం అంచున ఉన్న మల్లవరం గ్రామంలో స్థానికులతో మాట్లాడారు.

వరద పరిస్థితిని అంచనా వేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా స్థానికులు కొల్లేరు వెనక్కు ఎగదన్నిన, వానలు కొనసాగిన, తమ్మిలేరు ఉధృతి పెరిగిన కొల్లేరు లంక గ్రామాలకు వరద ప్రమాదం పెద్ద ఎత్తున ఉంటుందని శాసన సభ్యుల దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన శాసనసభ్యులు వారి రక్షణకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని, ముందస్తు జాగ్రత్తగా అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాస కేంద్రాలను సిద్ధం చేయనున్నట్లు ప్రకటించారు. ఇదే క్రమంలో మల్లవరం పాఠశాలలో ప్రవేశించిన వరద నీరు, శిథిలమైన తుఫాను రక్షిత కేంద్రాన్ని చూశారు. ఇదే క్రమంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసేందుకు తమ శాఖలు చేపట్టిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి మండల అభివృద్ధి అధికారి పద్మావతి దేవి, తహసిల్దార్ రమాదేవి శాసనసభ్యులకు వివరించారు. ఆ తరువాత శాసనసభ్యులు 5 కోట్ల రూపాయల ఆర్ అండ్ బి శాఖ నిధులతో నిర్మాణం ప్రారంభమై వానల కారణంగా పనులు ఆగిన చెట్టున్న పాడు –మల్లవరం రోడ్డు పనులను చూశారు. రెండు గ్రామాల మధ్య గల నల్లకోడు వంతెన వద్దకు చేరుకున్నారు. తమ్మిలేరు వాగు నీటిని కొల్లేరు సరస్సులోనికి తరలించే నల్లకోడు మురుగు కాలువ ప్రవాహ ఉధృతిని పరిశీలించారు. అక్కడ గల వంతెన పటిష్టతపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో భీమడోలు మాజీ ఎంపిపి సిరి బత్తిన కొండబాబు, కూటమికి చెందిన వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటాం - ఎంఎల్ఏ నాయకర్



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం, అధిక వర్షాలతో నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని ఎంఎల్ఏ బొమ్మిడి నాయకర్ రైతులకు భరోసా ఇచ్చారు. సోమవారం రుస్తుంబాదా, మొగల్తూరులో నీట మునిగి దెబ్బతిన్న సార్వా చేలను ఆయన అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆర్ధిక ఇబ్బందుల్లో ఉన్నా నారు మడులు పోయిన రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందించామన్నారు. గత వైసిపి పాలనలో పంట కాలువలు, మురుగు కాలువలు ప్రక్షాళన చేయకపోవడం వల్లే ఈ అధిక వర్షాలకు చేలు మునిగి పంట నష్టం వాటిల్లిందని ఆయన ఆరోపించారు.ఆయన వెంట ఏడి అనిల్ కుమార్,తహశీల్దర్ విద్యాపతి, నాయకులు కోటిపల్లి వెంకటేశ్వర రావు, ఆకన చంద్రశేఖర్ ,వలవల నాని, కొల్లాటి గోపికృష్ణ, నిప్పులేటీ తారక రామారావు, బందెల రవీంద్ర, లక్కుబాబీ, ఇంజేటి దానం,వట్టిప్రోలు సతీష్, పులి భుజంగరావు, ఒడుగు ఏసుబాబు,బొక్క చంటి, కొప్పాడ నాగరాజు, దాసరి కృష్ణాజి, దేశం శెట్టి శ్రీను, కొత్తపల్లి నాగరాజు, మండ శ్రీను, వాటాల దుర్గరాజు, వాటాల కృష్ణమూర్తి , ముక్కు పుల్లయ్య, దొంగ సత్యనారాయణ,గజ్జరపు మురళి,తదితరులు ఉన్నారు.

## శ్రీ సూర్య అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** నిరంతరం విద్యార్థులకు పాఠాలు బోధించే పనిలో నిమగ్నమయ్యే శ్రీ సూర్య విద్యా సంస్థలలోని ఒక అధ్యాపకుడు విద్యార్థిగా మారి, గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ డిగ్రీ అందుకున్నారు. శ్రీ సూర్య విద్యా సంస్థల తెలుగు,సంస్కృత విభాగంలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న ఆర్.సతీష్, గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో డాక్టర్ ఎన్.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత మహీధర రామ మోహనరావు సాహిత్యంలో సామ్యవాద స్పృహ అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్డీని అందుకున్నారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందనసభలో విద్యాసంస్థల సెక్రటరీఅండ్ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ మాట్లాడుతూ 'అధ్యాపకులు నిరంతర విద్యార్థులుగా ఉన్నప్పుడేఇలాంటి గొప్ప ప్రయత్నాలు సాధించడానికి వీలవుతుందని, అలాంటి ప్రయత్నాల్లో ఉన్నవారికి మా ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని' అన్నారు. ఈ కార్యక్రమంలోడిగ్రీ ప్రిన్సిపల్ పి.పుల్లారావు డిగ్రీ అకడమిక్ ప్రిన్సిపాల్ టి.కృష్ణ గుప్తా, అకడమిక్ అడ్వైసర్ బోయి రామచంద్రారెడ్డి, డాక్టర్ ఫాజల్,డాక్టర్ జానకి రామ్ ,డాక్టర్ ఏఆర్ఎస్ కుమార్, కడలి త్రిమూర్తులు,బి. రాజేంద్ర ప్రసాద్ ఇతర అధ్యాపకఅధ్యాపకేతరసిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనాలు



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని నిర్వహిస్తున్న వినాయకచవితి వేడుకల్లో భాగంగా మూడోరోజు సోమవారం గణపతి నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెదవేగి, లక్ష్మీపురం, వేగివాడు ముందూరు తదితర గ్రామాల్లో సోమవారం వినాయక నిమజ్జనాలు చేశారు. తీన్ మార్ వాయిద్యాల నడుమ గణపతి బప్పా మోరియా అంటూ భక్తజనం గణపతి నామంతో వెంట రాగా గణనాధుడ్ని గ్రామాల్లో ఊరేగిస్తూ సమీపంలోని చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేశారు.

# రెండోసారి రైల్వేబోర్డు మెంబర్‌గా జక్కంపూడి



**పాలకొల్లు,మేజర్ న్యూస్: విజయవాడ** రైల్వేజోన్ డిఆర్‌యు సిసి సభ్యునిగా జక్కంపూడి కుమార్ గతంలో చేసిన సేవలకు గుర్తింపుగా రెండోసారి కొనసాగింపు. అంచలంచెలుగా ఎదుగుతున్నయువ నాయకుడు . అన్నింటిలోనూ తానై చురుకైన పాత్ర పదవి అంటే అలంకార ప్రా యం కాదు.. ప్రజలకు చేసే సేవ మాత్రమేనని నిరూపించారు జక్కంపూడి కుమార్. గత పదవీకాలంలో చేసిన సేవలు గుర్తింపు గానే రెండోసారి దక్షిణ మధ్య రైల్వే విజయవాడ జోన్ డిఆర్‌యు సిసి సభ్యునిగా కొనసాగే అదృష్టం వరించింది. పాలకొల్లుకు చెందిన కుమార్ బిజెపి పట్టణ అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. ఆయన మొదటిసారి రైల్వే విజయవాడజోన్ డిఆర్‌యుసిసి సభ్యునిగా పదవీకాలంలో రైల్వే శాఖ పరంగాప్రజలకు అనేకసౌకర్యాలనుఅందుబాటులోకి తీసుకువచ్చేం దుకు తన వంతు కృషి చేశారు. ఆయన పనితీరుకు మెచ్చేరైల్వే శాఖ ఉన్నత అధికారులు రెండోసారి కొనసాగించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ప్రధానంగా పాలకొల్లు రైల్వే స్టేషన్ విస్తరణ అభివృద్ధితో పాటు లిఫ్ట్ సౌకర్యం, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బాత్రూం సౌకర్యాలు వంటివి జరిగాయి. పాలకొల్లులో పుట్టి రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న కాపు ఇంటర్నేషనల్ క్లబ్ వ్యవస్థాపకుల్లో ఒకరైక్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాల్లోనూ భాగస్వాములు అవుతున్నారు. కళా రంగంలోనూతనవంతు సేవలు అందిస్తున్నారు.పాలకొల్లు కళాపరిషత్తు కార్యదర్శిగా అనేక సంవత్సరాలుగా రాష్ట్రస్థాయినాటికి పోటీలు నిర్వహిస్తూ కళారంగం అభివృద్ధికి పాటుపడుతున్నారు. ఘంటసాల కళాపరిషత్ ఉపాధ్యక్షులుగా ప్రతి ఏటా ఘంటసాల పాటలు పోటీలు నిర్వహణకు కృషి చేస్తున్నారు.

– పార్టీలో కీలక పాత్ర

–బిజెపి పట్టణ అధ్యక్షునిగా కేంద్ర రాష్ట్ర పార్టీ నాయకత్వాలు ఇచ్చే పిలుపును అందుకొని అటు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకు వెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాలను భుజాన వేసుకుని నడిపిస్తున్నారు. మరి ముఖ్యంగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కు ముఖ్య అనుచరుడిగా ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఆయన విజయానికి తన వంతు కృషి చేశారు.

# సనాతన సాంప్రదాయాలు కాపాడాలి : ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** భారతీయ సనాతన ధర్మాన్ని,హిందూ, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిఒక్కరూ కాపాడలని ఏలూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే బడేటీ రాధకృష్ణ (చంటి) పిలుపునిచ్చారు. సోమవారం శ్రీ జరాపహారేశ్వర స్వామి కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎన్.ఎస్.కూరగాయల మార్కెట్‌వద్ద ఏర్పాటుచేసిన విగ్నేశ్వర మండపంను ఆయన సందర్శించారు.ఈసందర్భంగా కూరగాయల సంఘం అధ్యక్షులు బొద్దపు గోవిందు, నిర్వాహకులు ఎమ్.ఎల్.ఏ.చంటి నిసాధారంగా ఆహ్వానించి,గజమాల వేసి శాలువా కప్పి సత్కరించారు. అర్చకులు గణపతికి ప్రత్యేక పూజలు చేశారు.

ఈసందర్భంగా ఎమ్. ఎల్.ఏ. బడేటి చంటి మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపదైనా హైందవ సంస్కృతి ప్రపంచంలోనే గొప్పదని, సనాతన ధర్మాన్ని, సంస్కృతి, సంప్రదాయాలని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మామిళ్లపల్లి పార్థసారధి, చోడే వెంకటరత్నం, మారంఅను, బంద్రేడ్డీ వాసు,బొండారాజా,తుంపాల గంగాధరరావు, కర్రి చిన్న, అగ్రహారపు శివ, కొఠారి మోహన్ రమణ, ప్రసాదు,కోలా భాస్కరరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**– టిడిపి రైతు విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు చలసాని జగన్మోహన్రావు**



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని రైతు విభాగ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చలసాని జగన్మోహన్ రావు అన్నారు. మండలంలో భారీ వర్షాల కారణంగా ముంపు బారిన పడిన వరిపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధికంగా ముదినేపల్లి మండలంలో వరి సాగు ఉందన్నారు. ఎక్కువ శాతం వెదజల్లు వరి ఐదువేల ఎకరాలలో నీటి ముంపులో ఉందన్నారు. పొలాల్లో నీటిని బయటకు తరలించిన నాలుగు రోజుల తరువాత పరిస్థితులను బట్టి నష్టం అంచనాలు వేయడం జరుగుతుందన్నారు. రైతు నష్టపోకుండా ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని ఆందోళన చెందవద్దన్నారు. పొలాల్లో నీటిని తక్షణం బయటకి తరలించాలి ఏవో వేణుమాధవ్ : ప్రస్తుతం వరి పొలాల్లో ఉన్న వర్షం నీటిని తక్షణం బయటికి తరలించాలని మండల వ్యవసాయ అధికారి వేణుమాధవ్ రైతులకు సూచించారు. నీరు బయటికి తరలించిన అనంతరం ఎకరాకు 25 కేజీల చొప్పున యూరియా , పొటాష్ కలిపి చల్లుకోవాలని తెలిపారు.

# అంటు వ్యాధులు ప్రభలకుండా పశువులకు వ్యాధి నిరోధక టీకాలు




**కైకలూరు,మేజర్ న్యూస్:** కైకలూరు మండలం నత్తగుల్లపాడు గ్రామంలో పశు వైద్యాధికారులు పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ పశువైద్య శిబిరంలో నత్తగుల్లపాడు గ్రామంలో పశువుల యజమానులకు పశువైద్య అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కైకలూరు అసిస్టెంట్ డైరెక్టర్ పి ముస్తఫా ఖాన్ మాట్లాడుతూ పశువులను ముంపు ప్రాంతాలకు పశు గ్రాసానికి తోలకూడదని వరదలు తగ్గేవరకు పశువులను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. అనంతరం పశువులకు అంటూ వ్యాధులు ప్రబలకుండా వ్యాక్సినేషన్ నిర్వహించారు. పశువుల యజమానులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి ముస్తఫా ఖాన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ నున్న ఫణీంద్ర, పశు వైద్య సిబ్బంది మహమ్మద్ బాజీ, చిట్టిబొమ్మల లక్ష్మీకాంత్, జయరాం, ప్రసాద్,అదియ్య, నత్తగుల్లపాడు గ్రామ పశువుల యజమానులు పాల్గొన్నారు.

## రెండవ వార్డులో చైర్ పర్సన్ పర్యటన



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పురపాలక సంఘ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ సోమవారం ముంపు ప్రాంతమైన రెండవ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిల్వ ఉన్న నీటిని వెంటనే మోర్టర్లు ఏర్పాటు చేసి డి–వాటరింగ్ చేయవల సినదిగా ఆదేశించారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్నందువల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్,ఆయిల్‌బాల్స్ వేయవలసినదిగా శానిటేషన్ అధికారులను ఆదేశించిన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ సమీపంలో గుంతలుపడ్డ రోడ్లు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** అధిక వర్షాలకు దాదాపు అన్ని రోడ్లు గుంతల మయంగా మారాయి, పాదచారులకు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు, ముఖ్యంగా పాలకొల్లు నుండి భీమవరం వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా మారింది, రోడ్లు భవనాల శాఖ పూనుకుని ప్యాచ్ వర్క్ అయిన చేపట్టాలని పలువురు కోరుతున్నారు, గుంతలలో పడి పలువురు గాయాలకు గురవుతున్నారు,

## సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బాబాయ్ మృతి



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు, సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము (బాబాయి) సోమవారం గుండె పోటుతో మరణించారు. శ్రీకాకుళంలో తమ బంధువుల సమావేశంలో పాల్గొనటానికి వెళ్లితీవ్రమైన గుండెపోటు రావడంతో ఆకస్మిక మరణం చెందినట్లు వారి బంధువులు తెలిపారు. అంత్యక్రియలు మంగళవారం ఉదయం నర్సాపురంలో జరుగుతాయని బంధువులు తెలిపారు.ఆయన మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి డి బలరాం,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు,సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జేఎన్వి గోపాల్, కె.రాజా రామ్మోహన్ రాయ్ తీవ్ర సంతాపాన్ని తెలిపారు.

## కొప్పర్రులో పోలిశెట్టి గణేశ్వరరావు దంపతులు పూజలు



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని కొప్పర్రు గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద గణపతి నవరాత్రుల సందర్భంగా వినాయక ప్రతిమ ప్రతిష్టించి మూడవరోజు సోమవారం పోలిశెట్టి పార్వతీశ్వర గణేశ్వరరావు,లక్ష్మీ వీర వేణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొల్లూరి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కొనసాగాయి.ఈ కార్యక్రమంలో వినాయక మండల కమిటీ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమడోలులో హైవేపై కారు దగ్ధం



**భీమడోలు,మేజర్‌న్యూస్:** భీమడోలు మండలం పోలసానిపల్లి వద్ద జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు ఒకారులో మంటలు వ్యాపించికాలి బూడిదయింది. ప్రయాణికులు మాత్రం సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. సోమవారం సాయంత్రం రాజమండ్రి వైపు నుంచి విజయవాడ వెళుతున్న ఒక కారు పోలసానిపల్లి దాటి సూరప్పగూడెం సమీపంలోకి వెళ్లేసరికి కారులో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. అది గమనించిన కార్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అప్రమత్తమై వెంటనే కారు నుంచి కిందకు దిగేశారు. అయితే మంటలు వేగంగా పెరిగి పెద్దవై కారంతా వ్యాపించి మంటల్లో పూర్తిగా కాలి దగ్ధమైంది. ఘటనా స్థలానికి చేరుకున్న భీమడోలు ఎస్‌ఐ సుధాకర్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి ట్రాఫిక్ నియంత్రించారు.

# మానసిక వికలాంగుల బాలికలకు పాలు,బిస్కెట్లు పంపిణి



విజయవాడ /ఏలూరు, మేజర్ న్యూస్ : సెయింట్ జాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం కరకట్ట వద్ద చిగురు అనే మానసిక వికలాంగుల సంస్థ బిల్డింగ్ మునిగిపోయిన సందర్భంగా నిరాశ్రయులైన 200 మందికి పైగా మానసిక వికలాంగుల బాలికలకు పాలు, బిస్కెట్లు, క్యాండిల్స్ మాస్కులు పంపిణీ చేయడం జరిగిందని సెయింట్ జాన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పెరికె వరప్రసాదరావు తెలిపారు. విజయవాడలో ఫ్రీ మెగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుల్ల మేరీ కుమారి, బోదాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# లంక గ్రామాలకు శాశ్వత పరిష్కారమే, సురక్షిత మార్గం

**– కొల్లేరుపై సోషల్ వర్కర్ ఎల్.ఎస్.భాస్కరరావు**



**మండవల్లి,మేజర్‌న్యూస్:** కొల్లేరు సరస్సులో ముంపు నివారణ త్వరితంగా జరిగి, సరస్సు మనుగడ సాఫీగా జరిగినప్పుడే కొల్లేరు లంక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోకుండా ఉంటాయని, కొల్లేరు సరస్సు లోను,ఉప్పుటేరులోను పెద్దఎత్తున జరిగిన ఆక్రమణలు తొలగించటంతో పాటు కొల్లేరు సరస్సులో సర్కార్ కాలువలను తవ్వడం ద్వారా సాధ్యపడుతుందని సామాజిక కార్యకర్త ఎల్.ఎస్.భాస్కరరావు అన్నారు. సోమవారం స్థానిక గ్రంథాలయం వద్ద వారు మాట్లాడుతూ కొల్లేరు సరస్సులో చట్టవిరుద్ధంగా జరిగిన ఆక్రమణల విషయం అధికారులకు ,ప్రభుత్వానికి తెలిసిందే అన్నారు.

సరస్సు ఎగువ ప్రాంతంలో భారీవర్షాలు కురిసినప్పుడు సరస్సు ముంపుకు గురై సమీప గ్రామాలుజలదిగ్బంధంలో ఉంటాయన్న విషయం కూడా తెలిసిందేనని,పూర్వం నుండి ఇలా జరగటంతో "కొంప కొల్లేరు" అనే నానుడి కూడా వచ్చిందన్నారు.

ముంపు వచ్చిన సమయంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు హడావుడి చేయటం తప్పశాశ్వత పరిష్కారం చూపక పోవడం దురదృష్టం అన్నారు.కొల్లేరు సరస్సును ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్ప అభివృద్ధిపై దృష్టిపెట్టకపోవ డంతో ముంపు నివారణ, కొల్లేరు అభివృద్ధి సాధ్యపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కొల్లేరు ఆపరేషన్‌తో 5.వ కాంటూరుకు విస్తరించిన కొల్లేరు తిరిగి దాదాపుగా అదే స్థాయికి ఆక్రమణలకు గురైన విషయం బహిరంగ సత్యమేనన్నారు. సరస్సులో రెగ్యులేటర్లను నిర్మించి సంవత్సరం పొడవున నీరు నిల్వ ఉండేటట్లు చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు



భీమడోలు,మేజర్‌న్యూస్: నియమ,నిబంధనలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి కార్యక్రమాలను నిర్వహించుకోవాలని భీమడోలు తహసిల్దార్ డి.రమాదేవి కోరారు. గణేష్‌నిమజ్జనం కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో శాంతిభద్రతల కాపాడటం, రక్షణ చర్యలు చేపట్టటం వంటి అంశాలపై తహసిల్దార్ భీమడోలు లోని తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష ను సోమవారం నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇతర అంశాల గురించి వారితో చర్చించారు. కార్యక్రమంలో భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి, ఎస్సై వై సుధాకర్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## వరద సహాయం కోసం ఎదురు చూపులు



**మండవల్లి,మేజర్ న్యూస్:** బుడమేరు నుంచి వస్తున్న వరద ప్రవాహంతో కొల్లేరు సరస్సు నిండిపోయింది.కొల్లేరులో వరద ఉధృతి పెరగడంతో లంక గ్రామాలు అన్నీ జలమయం అయ్యాయి. మండవల్లి మండలం ముదుతల్లపాడు గ్రామ పంచాయతీ శివారు ఉన్న ఆనందపురం కూడా వరద ఉధృతికి మునిగిపోయింది.అక్కడ ఊరు మొత్తం నీరుతో చుట్టుముట్టింది.నీరు ఇళ్లలోకి వచ్చి ప్రజలు తీవ్ర అవస్థలు పడ్తున్నారు.అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందడం లేదు.మంచి నీరు కూడా లేక ముసలి వాళ్ళు ఎంతో ఇబ్బంది పడుతున్నారు.పక్క ఊరికి వెళ్లి తెచ్చుకుందాం అన్న రహదారులు అన్నీ నీటితో నిండిపోయాయి. ఇల్లు నీట మునిగిన గ్రామస్తులు ఇప్పటికే గ్రామం లో ఉన్న ఐసీఎం చర్చిలో తల దాచుకుంటున్నారు.ఇప్పటికైనా ఎవరైనా వచ్చి సహాయం చేస్తారు అని గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు.

## వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించాలి -ఎస్ఐ



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** వినాయక ఉత్సవాలు , విగ్రహానిమ ర్జన లు కమిటీ సభ్యులు ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్సై డివెంకట్ కుమార్ అన్నారు. నిమజ్జనాలు గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ప్రశాంతంగా నిర్వహించేలా ప్రభుత్వం మండల స్థాయిలో అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సమావేశం రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఎస్ కె సుభాని ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహాల నిమర్జనం చేసి గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా వీఆర్వో , సెక్రటరీ , సచివాలయం మహిళా పోలీసు బృందంగా ఏర్పడి ఉత్సవాల నిర్వహణకు అవగాహన కల్పిస్తారు.ప్రభుత్వం మండల స్థాయిలో అధికారుల సమన్వయ కమిటీ పర్యవేక్షిస్తుంది. నిమర్జనంలో డీజేలకు అనుమతి లేదని నిబంధనలు అతిక్రమిస్తే చట్టబద్ధంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి మల్లీశ్వరి, విఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఏలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వెల్డర్ మృతి



**భీమడోలు,మేజర్ న్యూస్:** భీమడోలు మండలంలోని కురెళ్ళగూడెం గ్రామం వద్ద ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత సోమవారం ఉదయం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి చనిపోగా, రెండు మోటార్ సైకిళ్ళు ధ్వంసమయ్యాయి. ఒక లోడు లారీ తిరగబడింది. సంఘటన స్థలాన్ని భీమడోలు సిఐ రవికుమార్ తోపాటు ఎస్సై సుధాకర్ సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలి ంచారు. అర్ధం తరంగా నిలిచిపోయిన ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. రాకపోకల కొనసాగింపుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. భీమడోలు పోలీసులకు తెలిపిన వివరాల మేరకు ఉంగుటూరు గ్రామానికి చెందిన పిల్లా విష్ణు(35) వెల్డింగ్ పని చేస్తుంటారు. ప్రస్తుతం ఆయన తన అత్త ఊరైన కురెళ్ళగూడెంలో భార్యా పిల్లలతో నివాసం ఉంటున్నారు. పి.కన్నాపురం రోడ్డు వద్ద వెల్డింగ్ షాపును నిర్వహిస్తు న్నారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత విష్ణు స్వగ్రామం నుంచి కురళ్ళగూడెం కు మోటార్ సైకిల్ పై వస్తున్న నేపథ్యంలో విజయవాడ నుంచి తాడేపల్లిగూడెం వైపు బత్తాయి కాయల లోడుతో వెళుతున్న లారీ ఢీకొంది. ఈ సంఘటనలో విష్ణు ఘటనా స్థలంలో చనిపోయారు. ప్రమాదం జరిగిన తర్వాత లారీ వేగాన్ని నియంత్రించే క్రమంలో ఆ ప్రాంతం గోతులు మయంగా ఉండటంతో లారీ తిరగబడింది. (జాతీయ రహదారి వారు గోతులను పూడ్చలేదని స్థానికులు అంటున్నారు.దీనితో లారీ రోడ్డుకి రెండవ వైపున వెళుతున్న మోటార్ సైకిల్‌పైపడింది.మోటార్ సైకిల్ నడిపే వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డారు రెండు మోటార్ సైకిళ్ళు ధ్వంస మయ్యాయి. చనిపోయిన విష్ణుకు వికలాంగురాలు అయిన భార్యతో పాటు మూడు సంవత్సరాల వయసు గల పాప ఉన్నారు. కేసును భీమడోలు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ముంపు ప్రాంతాల పరిశీలన



**మండవల్లి,మేజర్‌న్యూస్:** మండవల్లి మండలం లోకుమూడి గ్రామంలో ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించడం జరిగింది. వీఆర్వో ఎన్.ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి ఆర్ .గిరిజ గ్రామ సర్పంచ్ కరేటి నాగమణి,శివకృష్ణ, ఎన్డీఏ నాయకులు మాజీ సర్పంచ్ దోనేపూడి. బుజ్జి,నాయకులు ఎం డి రఫీభాషా, సమయం ఏసుబాబు,చీలి వెంకటరత్నం, తనకి సాయిబోను ఈశ్వరరావు,విజయ్‌కుమార్ వరద బాధితులను పరామర్శించారు. ముంపున కు గురైన కుటుంబాలను గుర్తించి పై అధికారుల దృష్టికి వారికి కావలసిన అన్ని సౌకర్యాలు సరుకులు త్వరలోనే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా మంచినీటి చెరువు గట్లను పరిశీలించి కోతకు గురయ్యే అవకాశం ఉండటంతో తక్షణ చర్యలు చేపట్టాలని, ఏలూరు రోడ్ లోని పోల్రాజ్ డ్రైన్ ను పరిశీలించి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలియజేశారు.

## నరసింగపాలెం,సూరవరంలో ప్రభుత్వ వైద్య శిబిరాలు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల నరసింగపాలెం, సూరవరం గ్రామాల్లో ప్రజలు అధిక వర్షాలు,వరదలు వల్ల వచ్చే జలుబు,దగ్గు, జ్వరం,తదితర సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్తగా సగ్గూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డా' మంజులా దేవి ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా'మంజులాదేవి మాట్లాడుతూ వర్షపు నీరు నిల్వఉండకుండా,దోమలు కుట్టకుండా గ్రామ ప్రజల ందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని,త్రాగునీరు కాచి చల్లార్చి త్రాగాలని తెలిపారు. ఈ వైద్యశిబిరాలలో 105 మంది రోగులకు వైద్యపరీ క్షలు నిర్వహించి,మందులు పంపిణి చేసిన్నట్లు తెలిపారు.ఈ శిబిరాలలో పీహెచ్‌సి సూపర్ వైజర్స్,ఏ ఎన్ యమ్స్,యం ఎల్ హెచ్ పీలు,ఆశకార్యకర్తలు, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని వణికిస్తున్న కోతులు





**పెంటపాడు,మేజర్‌న్యూస్:** కోతులు బెడదతో ప్రజలు వణికిపోతున్నారు. ఒకటి కాదు రెండు కాదు మందలు మందలుగా గ్రామాల్లో తిష్ట వేసి ప్రజలపై దాడి చేస్తున్నాయి. ఇళ్లల్లో ఉన్న ఆహారపదార్థాలు ఎత్తుకు పోవడంతో పాటు, వాటిని అడ్డుకూనేందుకు వచ్చిన గృహస్థులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి ఘటనలు పెంటపాడు మండలం పడమర విప్పర్రు గ్రామంలో చోటుచేసుకున్నాయి. మిగిలిన గ్రామాలతో పోలిస్తే ఇక్కడ 50 మందికి పైనదాడి చేసి గాయాలు పాలు చేసిన ఘటనలు కనిపిస్తున్నాయి.

గాయాలు పాలైన వారు తాడేపల్లిగూడెంలోని ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొంది వెళ్తున్నారు.

గతంలో పండు కోతులు పొలా ల్లోను, ఇతర పంట పొలాలను పాడుచేస్తూ ఉండేవి. ఇప్పుడు పంట పొలాలు కనిపించడం లేదు చేపల చెరువులు ఎక్కువగా వెలిశాయి. దీంతో కోతులు ఇక గ్రామాల మీద పడ్డాయి. గ్రామంలో ఉన్నచెట్లపై ఇల్లుపై తిరుగుతూ వండిన ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తూ, అడ్డు వచ్చిన వారిపై దాడికి దిగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతులు పట్టించే కార్యక్రమాన్ని చేపట్టాలని పడమరవిప్పరు గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విల్సన్ బాధ్యతలు స్వీకారం



భీమడోలు,మేజర్ న్యూస్ : భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా యు.జె.విల్సన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లోని వివిధ ప్రాంతాలలో పలు హోదా లలో పనిచేశారు. దీనిలో భాగంగా ద్వారకాతిరుమల ఎస్‌ఐగా,ఆతర్వాత ఉద్యోగోన్నతిపై ఎ.సి.బి.సి.ఐగా, పనిచేశారు. అనంతరం విజిలెన్స్ విభాగంలో సుమారు ఆరు సంవత్సరాల పాటు సిఐగా పని చేశారు.ఆ తరువాత చింతలపూడి సిఐగా పనిచేసి, తిరిగి విజిలెన్స్ విభాగానికి బదిలీ అయ్యారు. తాజాగా భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బదిలీపై వచ్చారు. సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలో శాంతి, భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.కాగా ఇంతవరకు వీరి స్థానంలో పనిచేసిన బి. బి.రవికుమార్ ఎన్టీఆర్ జిల్లాకు బదిలీ అయ్యారు.

## కొల్లేరు లంక గ్రామాల ప్రజలను ఆదుకోవాలి : సిపిఎం



ఏలూరు, మేజర్ న్యూస్: వరదనీరుతో ముంపునకు గురైన ఏలూరు రూరల్ కొల్లేరు లంక గ్రామాల ప్రజలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రవి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఉదయం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రవి నేతృత్వంలో కొల్లేరు లంక గ్రామాల పరిశీలించారు.రూరల్ మండలంలోని మాధవరం గ్రామంలో పర్యటించిన ఆయన స్థానిక ఆక్వా రైతులు ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గత 15 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు ప్రజా జీవనం స్తంభించి పోతుందని అన్నారు. బుడమేరు వల్ల ఇప్పటికే రాజధాని విజయవాడ నగరం నీటిలోనే మగ్గుతున్నదని తెలిపారు. ఆ వరద నీరు అంతా కొల్లేరు సరస్సులకు ప్రవేశించడం వల్ల కొల్లేరు ఆనుకుని ఉన్న గ్రామాల ప్రజలకు ఇప్పుడు ఇబ్బందిగా మారింది అని అన్నారు. ఏలూరు రూరల్ మండలంలో ఉన్నటువంటి మాధవరం, మొండికోడు, కోమటి లంక, యాగన మిల్లి, గుడివాకలంక, ప్రతి కోలంక తదితర లంక గ్రామాల్లో భారీగా వరద నీరు చేరడంతో ఆ గ్రామాల ప్రజలు నీటిలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు ఏలూరు నుండి చాటపరు మీదగా లంక గ్రామాలకు వెళ్లే రహదారులు జలమయం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డివిన్ విడి ప్రసాద్ ,పి కిషోర్, జిల్లా కమిటీ సభ్యులు కే శ్రీనివాస్, పివి రామకృష్ణ, ఏలూరు నగర కమిటీ సభ్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 700 మంది వరద బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ



**ఏలూరురూరల్,మేజర్‌న్యూస్:** ఏలూరు ఆర్.సి.యం పీఠం పరిధిలోని సోషల్ సర్వీస్ సెంటర్ (ఎస్ఎస్‌సి) ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆహార పొట్లాలు అందజేశారు. కొల్లేరు లంక గ్రామాలైన మానూరు, మహేశ్వరపురంలో ఎస్ఎస్‌సి డైరెక్టర్ రెవ. ఫాదర్ టి.ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో 700మంది వరద బాధితుల కు ఆహార పొట్లాలు అందజేశారు.వరద బాధితులకు సోషల్ సర్వీస్ సెంటర్ ద్వారా ఉభయగోదావరి జిల్లాలోని అనేక గ్రామాలతో పాటు తమ ప్రాంతంలో కూడా సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల మానూరు విచారణ గురువులు ఫాదర్ సిహెచ్ జోజప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీస్ సెంటర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. కృపానందం, ఎస్ కాసు, వీఆర్వో, డ్వాక్రా సంఘం సిఏ తదితరులు పాల్గొన్నారు.

## శంఖవరం పిహెచ్సీలో గర్భిణీలకు అన్నదానం

**అన్నవరం, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం శంఖవరంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ (పిఎమ్ఎస్ఎమ్ఏ) కార్యక్రమంలో పరీక్షలకు హాజరైన గర్భిణీ స్త్రీలకు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కొంతంగి కొత్తూరు గ్రామానికి చెందిన జనసేన నేత గొర్లి నాగేశ్వరరావు అన్నదానం సోమవారం నిర్వహించారు. స్థానిక పిహెచ్సీలో ప్రతీ నెల 9వ తేదిన జరిగే పిఎమ్ఎస్ఎమ్ఏ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఆర్.వి.వి. సత్యనారాయణ, వైద్యులు ఎస్.శ్రీరామ్ రాజీవ్ కుమార్ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఆరుగురు గర్భిణీ స్త్రీలను హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులుగా గుర్తించారు. వారికి సీజనల్‌వ్యాధులపట్లఅవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు.

## 20వ తేదీన జరగాల్సిన స్కూల్ గేమ్స్ వాయిదా

**పెదవేగి,మేజర్‌న్యూస్ :**ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాస్థాయి క్రీడా జట్ల ఎంపిక పోటీల్లో భాగంగా 10వ తేదీ మంగళవారం జరగాల్సిన ఎంపిక పోటీలను వర్షం, వరదల కారణంగా వాయిదా వేశామని అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి, పెదవేగి గురుకుల విద్యాలయం పీడీ కందికొండ జయరాజు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు సంబంధించిన హైస్కూల్,ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఈనెల 6వ తేదీ శుక్రవారంనుంచి 21వ తేదీవరకు జరిగే స్కూల్ గేమ్స్‌లో భాగంగా శుక్రవారం ఎంపిక పోటీలు పూర్తయ్యా యని. కాగా పదవ తేదీన జరగాల్సిన ఎంపిక పోటీలను పరదల కారణంగా రహదారులు ధ్వంసం కావడంతో విద్యార్థుల రాకపో కలకు ఇబ్బందులు ఉంటాయనే ఆలోచనతో 10వ తేదీన జరిగే ఎంపిక పోటీలను మాత్రమే వాయిదా వేశామని. మిగిలిన పోటీలు ముందుగా ప్రకటించిన ప్రకారం ఈనెల 21వతేదీ సోమవారం వరకు ప్రకటించిన విద్యాలయాల్లో యదాతథంగా జరుగుతాయని తెలిపారు.

# తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం తుఫాను తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా పెదవేగిమండలంలోని నడిపల్లి, విజయరాయి ,బాపిరాజుగూడెం,తదితర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని పెదవేగి మండలం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్ సూచించారు. సోమవారం పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల తమ్మిలేరు పరివాహక ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ప్రాణ,ఆస్తి నష్టం లేకుండా జాగ్రత్త పడాలని ఆయన తెలిపారు. ప్రజలకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా గ్రామాలలో కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు డీవిజయ్, ప్రసాద్, సలోమి, సౌజన్య, ఎలిజిబెత్ రాణి పాల్గొన్నారు.

## సానా సతీష్ బాబు సారధ్యంలో ఆంధ్రా క్రికెట్ అభివృధి

**– ఆంధ్రాకాపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి హర్షం**

**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఇటీవల జరిగిన ఆంధ్ర క్రికెట్ సంఘం ఎన్నికల్లోసానా సతీష్ బాబు కార్యదర్శిగా ఎన్నికైనందుకు వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు, సంఘ ప్రధాన కార్యదర్శి చిట్నీడి శ్రీనివాసు మరియు గౌరవ అధ్యక్షులు బసవా ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలియజేసారు.సంఘ అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతు యువకుడు, విద్యావేత్త అయిన సానా సతీష్ బాబు ఆంధ్రా ప్రదేశ్ క్రికెట్ సంఘానికి కార్యదర్శిగా ఎన్నికైనందుకు కాపు జాతి తరుపున వారికి అభినందిస్తువారి పేరు మీద నడపబడుచున్న పౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా గర్వకారణం, కష్టపడే మనస్తత్వం గలసానాసతీష్‌బాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ క్రికెట్ సంఘందేశవ్యాప్తంగా మంచిపేరు సంపాదించడం తద్వారా మన ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ మ్యాచ్చులు ఆడించాలని తద్వారా క్రికెట్ ప్రేమికుల హృదయాల్లో సానా సతీష్ బాబు ఉంటారని తెలియపరచడం జరిగింది.

# కొట్టుకుపోయిన సోకులగూడెం కల్వర్టు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలం సోకులగూడెం వద్ద కల్వర్టులు కొట్టుకుపోయి గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో కొండ వాగులు హెచ్చుస్థాయిలో ప్రవహిస్తున్నాయి. గత పది రోజులుగా ఏజెన్సీ ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో రంపచోడవరం మండలంలో కొండ వాగులు చిన్న చిన్న వంతెనలు, కల్వర్టులు పైనుంచి వరదనీరు ప్రవహించడంతో సోకులగూడెం గ్రామంవద్ద రెండు కల్వర్టులు ధ్వంసమై చుట్టుపక్కల చిన్న గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. దీంతో అప్రమత్తమై ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాగుల వద్ద, కల్వర్టుల వద్ద హెచ్చరిక బోర్డులతో రెవెన్యూ సిబ్బందిని ఉంచి వాగులలోకి ఎవరు దిగకుండా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలియజేశారు. అంతేగాక ముసురుమిల్లి మరియు భూపతిపాలెం ప్రాజెక్ట్ సమీపంలో చేపల వేటకు ఎవరూ వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేశారు.